క్లుప్తంగా

ఘనంగా సమరసత శోభాయాత్ర



సామాజిక సమరసత రథ శోభాయాత్ర

నారాయణఖేడ్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సామాజిక సమరసత శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రథయాత్ర నారాయణఖేడ్‌కు చేరుకోగానే స్వాగత సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, నాయకులు రవిగౌడ్, రజినికాంత్, సాయిరాం, గుర్రపు మశ్చందర్, అరుణ్ శేరికార్, మారుతిరెడ్డి, కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్, స్వామీజీలు శంకరయ్యాస్వామి, అంబికా శివయోగి శాంతానంద స్వామి, దేవగిరి మహరాజ్‌తో పాటు సమరసత ప్రాంత ప్రముఖ్ ధనుంజయ, గాయత్రి పరివార్ జిల్లా బాధ్యులు దత్తాత్రేయ చౌహాన్, జిల్లా అధ్యక్షుడు శంకర్, బాల్కికి చెందిన అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌గా బాధ్యతల స్వీకరణ



జి.నారాయణ

నారాయణఖేడ్: మండలంలోని జూకల్ శివారులోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా.జి. నారాయణ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. కళాశాలలో అర్థశాస్త్రం అధ్యాపకులుగా పని చేస్తున్న నారాయణను పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. కళాశాల అధ్యాపకులు నారాయణను సన్మానించారు.

ముగిసిన ఎర్లీబర్డ్ పథకం

జిన్నారం (పటాన్‌చెరు): ఆస్తిపన్ను చెల్లింపులో ఐదుశాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం గతంలో ప్రకటించిన ఎర్లీబర్డ్ పథకం ముగిసిందని బొల్లారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.13.36 కోట్ల ఆస్తిపన్నులు వసూలు చేయాల్సి ఉండగా.. నేటి వరకు రూ.6.33 కోట్లు వసూలు అయినట్లు కమిషనర్ తెలిపారు. ఎర్లీబర్డ్ పథకంలో దాదాపు 48.1 శాతం పన్నులు వసూలు అయ్యాయన్నారు. పెద్ద ఎత్తున పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన ప్రజలకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం



కల్యాణంలో నిర్మలారెడ్డి తదితరులు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని కొల్కూర్‌లోని సదాశివుడి ఆలయంలో బుధవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కల్యాణాన్ని భక్తులు వీక్షించారు. కల్యాణోత్సవానికి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుడు సిద్దన్న, సత్యనారాయణ నాయకులు కుమార్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొని పూజలు చేశారు. అన్నదానం కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి రూ.4లక్షలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

ప్రసవాల్లో న్యాల్‌కల్ పీహెచ్‌సీ రికార్డు



న్యాల్‌కల్,(జహీరాబాద్): సాధారణ ప్రసవాల్లో న్యాల్‌కల్ పీహెచ్‌సీ రికార్డు కొనసాగుతోంది. వైద్యులు, వైద్య సిబ్బంది సమష్టి కృషితో సాధారణ ప్రసవాల సంఖ్య లక్ష్యానికి మించి జరుగుతున్నాయి. గత డిసెంబర్ 17న ఐదు ప్రసవాలు జరుగగా, జనవరి 17న 5 ప్రసవాలు జరిగాయి. మార్చి 17న మరో నాలుగు ప్రసవాలు జరిగగా తాజాగా ఈనెల 29 రాత్రి మరో నాలుగు సాధారణ ప్రసవాలు జరిగినట్లు వైద్యులు గణపతిరావు, అమృత్ రాజ్ తెలిపారు. ఒకే రోజు నాలుగు, ఐదు సాధారణ ప్రసవాలు జరగడంపై వైద్య సిబ్బంది, ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

‘పది’లో ప్రభుత్వ బడుల సత్తా

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం కొనసాగింది. సదాశివపేట మండలంలో బుధవారం విడుదలపైన పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 98.27% ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 18 పాఠశాలల్లో 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు కొనాపూర్, ఆత్మకూర్, పెద్దాపూర్, వెల్టూర్, వెంకటాపూర్, ఆరూర్, నిజాంపూర్, కొల్కూర్ 100% ఉత్తీర్ణత సాధించాయి. 754 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవ్వగా.., అందులో 741 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి దుర్గాప్రసాద్ 551 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా, ఆత్మకూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి చందన 545 మార్కులు సాధించింది. ఆరూర్ ఉన్నత పాఠశాలకు చెందిన వాసిన్ ఫాతీమా 545 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచింది. ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఎంఈఓ శంకర్ అభినందనలు తెలిపారు.

ఝరాసంగం మండలంలో..



ఎల్లారెడ్డి శ్రీచరణ్‌రెడ్డి

ఝరాసంగం(జహీరాబాద్): పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. మండలంలోని ఆరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు ఉండగా, ఐదు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు కేజీబీవీ, మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల విద్యాలయంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. కుప్పానగర్ జిల్లా పరిషత్తులో 98శాతం ఉత్తీర్ణత సాధించారు.

మండల టాపర్‌గా సాదియా నౌసిన్



సాదియా నౌసిన్

మండలంలోని మిర్జాపూర్(బి)కి చెందిన సాదియా నౌసిన్ 600కు గాను 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. దీంతో విద్యార్థులను ఎంఈఓ మారుతి రాథోడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

న్యాల్‌కల్ మండలంలో 99.76 శాతం ఉత్తీర్ణత

న్యాల్‌కల్(జహీరాబాద్): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో న్యాల్‌కల్ మండలం 99.76 శాతం ఉత్తీర్ణత సాధించింది. మిర్జాపూర్(బి), హద్నూర్, మామిడ్గి, చాల్కి, చీకుర్తి, మెటల్‌కుంట, రేజింతల్, కేజీబీవీ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. న్యాల్‌కల్ పాఠశాల 99.05శాతం ఉత్తీర్ణత సాధించింది.

మండల్ టాపర్‌గా వర్షిత



గడ్డం వర్షిత



హారిక

మునిపల్లి(అందోల్): కంకోల్ జెడ్పీహెచ్ స్కూల్‌కు చెందిన గడ్డం వర్షిత పది ఫలితాల్లో 590 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే, మునిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు విద్యార్థిని హారిక 570 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించింది. మండలంలోని జెడ్పీహెచ్ఎస్, లింగంపల్లి గురుకుల పాఠశాల, మునిపల్లి మోడల్ స్కూల్, తాటిపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలోని 466 మందికి 466 మంది విద్యార్థులు పదవ తరగతిలో వందకు వందశాతం మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో మండల ప్రజలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పటాన్‌చెరులో 100శాతం ఉత్తీర్ణత



దుర్గాభవాని



శివాని



గణతి



రత్నమాల

పటాన్‌చెరు టౌన్: 10 వ తరగతి పరీక్షలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ నవనీత తెలిపారు. మొత్తం 150 మంది విద్యార్థులు ఉండగా అందులో 150 మంది ఉత్తీర్ణత సాధించారని, 600 మార్కులకు గాను 593 దుర్గాభవాని అనే విద్యార్థి సాధించింది. అదేవిధంగా మరో విద్యార్థిని శివాని 590 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఐనోల్ మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల కళాశాల పాఠశాలలో పది విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. 102 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 600 మార్కులకు గాను 574 మార్కులు కేశవ్ అనే విద్యార్థి సాధించినట్లు తెలిపారు.

పటాన్‌చెరులో...

పటాన్‌చెరు మండలంలోని 10 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 649 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 619 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్ తెలిపారు. పటాన్‌చెరు బాలికల ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థిని గణతి 600 మార్కులకు 571 సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

అమీన్‌పూర్‌లో..

అమీన్‌పూర్ పరిధిలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 215 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 212 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు అమీన్‌పూర్ ఎంఈఓ సుధాకర్ తెలిపారు. బీరంగూడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన రత్నమాల అనే విద్యార్థిని 600 మార్కులకు 580 మార్కులు సాధించినట్లు తెలిపారు.

కల్హేర్, సిర్గాపూర్ మండలాల్లో..



హరినాథ్‌గౌడ్



రాథోడ్ అఖిల

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్, సిర్గాపూర్ మండలాల్లోని ప్రభుత్వ బడుల విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించారు. జెడ్పీహెచ్ఎస్ కడ్పల్‌లో అఖిల 566 మార్కులు, జెడ్పీహెచ్ఎస్ వాసర్‌లో ఎండీ.రియాజ్ 567 మార్కులు, నల్లవాగు గురుకులంలో హరినాథ్‌గౌడ్ 572 మార్కులు, సిర్గాపూర్ ఎస్టీ బాలికల గురుకులంలో రాథోడ్ అఖిల 572 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

నారాయణఖేడ్‌లో 99శాతం ఉత్తీర్ణత



శ్రీలేఖ



జాదవ్ బబ్ల్యూ



నీతు శ్రీ



జంగం దీక్ష

నారాయణఖేడ్: పదిలో నారాయణఖేడ్‌లో 941 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 934 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీలేఖ (581) మార్కులు సాధించగా, గిరిజన గురుకుల విద్యార్థి జాదవ్ బబ్ల్యూనాయక్(581) మార్కులు సాధించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని నీతు శ్రీ(576) మార్కులు సాధించగా, చాప్టా(కె) ఉన్నత పాఠశాల విద్యార్థిని జంగం దీక్ష (562) మార్కులు సాధించింది.

ఉమ్మడి జిన్నారంలో..



వెంకటేష్



కార్తిక

జిన్నారం (పటాన్‌చెరు): ఉమ్మడి జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో పది ఫలితాల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారులు కుమారస్వామి, రాంబాబులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వావిలాల, మాదారం ఉన్నత పాఠశాలు 100 శాతం. బొల్లారం మున్సిపాలిటీలోని ఆదర్శ పాఠశాల 100 శాతం సాధించిన విద్యార్థులు శాంతను ప్రసాద్ 576, కార్తిక 570 మార్కులు సాధించారు. జిన్నారం గురుకుల పాఠశాల 100 శాతం సాధించిన విద్యార్థులు బాల్‌రాజ్ 552, విశాల్ 552, వెంకటేష్ 551 మార్కులు సాధించినట్లు తెలిపారు.

కంగ్టిలో 100 శాతం ఉత్తీర్ణత



రాథోడ్ పరుశురాం

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని ఆరు పాఠశాలల్లో 352 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 352 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని కేజీబీవీ, గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. గిరిజన రెసిడెన్షియల్ విద్యార్థి రాథోడ్ పరుశురాం 600 మార్కులకు 582 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలువగా, జెడ్పీహెచ్ఎస్ కంగ్టి విద్యార్థిని భాగ్య మూడవస్థానంలో నిలిచారు.

రామచంద్రాపురం, తెల్లాపూర్‌లో..



చిన రేష్మ



అంకిత



సాయికిరణ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాయి. తెల్లాపూర్ జిల్లాపరిషత్, కొల్లూరు జిల్లాపరిషత్, ఈదుల నాగులపల్లి జిల్లాపరిషత్, వెలిమెల జిల్లా పరిషత్ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఉస్మాన్‌నగర్‌లోని కస్తూర్బా బాలికల పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించింది. రామచంద్రాపురం జిల్లాపరిషత్ పాఠశాల 99.46శాతం, బీహెచ్ఈఎల్ జిల్లా పరిషత్ పాఠశాల 98.25 శాతం, వెలిమెల మోడల్ స్కూల్ 98.96 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన రేష్మ 574 మార్కులు సాధించి మండల్ టాపర్‌గా నిలిచింది.

కంగ్టి గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్‌లో..

కంగ్టి(నారాయణఖేడ్): గిరిజన సన్నకారు రైతు రాథోడ్ పండరి, రుక్మిణిబాయిల నాల్గవ కొడుకు పరుశురాం. కంగ్టిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పదవ తరగతిలో 600 మార్కులకు గాను 582 మార్కులు(97 శాతం) సాధించాడు. పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించిన పరుశురామ్‌ను పలువురు అభినందించారు.

పర్యాటక ప్రాంతంగా బోరంచ

ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నూతన ఆలయ కమిటీ బాధ్యులతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: బోరంచ నల్లపోచమ్మ ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. బోరంచ నల్లపోచమ్మ తల్లి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం ఆలయం ఆవరణలో నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో వేదమంత్రోచ్చారణలతో అర్చనలు నిర్వహించారు. నూతన చైర్మన్‌గా బెల్లాపురం మల్లయ్య, పాలక మండలి సభ్యుడిగా చెట్టుకింది సిద్దప్ప, పోతన్‌పల్లి పెంటన్న, దండు సిద్దప్ప, ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామిలు ఆలయ ఈవో బస్వరాజ్ స్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బోరంచ నల్లపోచమ్మ తల్లి ఆలయం జిల్లాలో సుప్రసిద్ధ ఆలయంగా ఉందని తెలిపారు. ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తున్నందున వారికి అన్ని రకాల సదుపాయాల కల్పన, బోటింగ్, విడిది తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పించనుందని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మాజీ ఎంపీపీ దిగంబర్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

ఖేడ్ పట్టణంలోని సాయిబాబా కాలనీలో బసవజయంతి, అక్షయ తృతీయను పురస్కరించుకుని మత్తడి పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి భూమిపూజ నిర్వహించారు.

పదిలో సెయింట్ ఆంథోనీస్ సత్తా



విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న యాజమాన్యం

సంగారెడ్డి ఎడ్యుకేషన్: పదవ తరగతి ఫలితాల్లో సంగారెడ్డి పరిధి శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదలైన పది ఫలితాల్లో సెయింట్ ఆంథోనీస్ వంద శాతం ఫలితాలను సాధించింది. 40 మంది విద్యార్థులు 95శాతానికి పైగా, 118 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా, 236 మంది విద్యార్థులు, 80 శాతానికి పైగా మార్కులు సాధించినట్లు సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత సాల్మోన్ రెడ్డి తెలిపారు. డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ జయబాలరెడ్డి , అకాడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ అరుణా రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కిశెట్టి మాట్లాడుతూ.. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి ఫలితాలు రావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. పదవతరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్‌లో అడుగుపెట్టబోతున్న విద్యార్థులు , సత్ప్రవర్తనతో ఉన్నతమైన జీవితాశయం కలిగి ముందుకు సాగాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.

సంక్షిప్త వార్తలు

◆ అమృత గుండానికి ప్రత్యేక పూజలు

మునిపల్లి(అందోల్): పెద్దలోడి గ్రామశివారులోని అమృత గుండానికి బుధవారం భక్తులు, గ్రామపెద్దలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బసవేశ్వర దేవాలయంలోని రెండు నంది విగ్రహాలకు అమృత గుండం నుంచి తెచ్చిన నీళ్లతో నంది విగ్రహాలకు అభిషేకం చేశారు. బసవ జయంతి సందర్భంగా గ్రామపెద్దలు, భక్తులు అమృత గుండానికి పూజలు చేయడం అనవాయితీగా వస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. వర్షాలు పడినా పడకపోయినా అమృత గుండంలో ఎప్పటికీ నీళ్లు ఉంటాయని అలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఒకప్పుడు అమృత గుండం దగ్గర పూర్వీకులు ఉత్సవాలు నిర్వహించేవారని చెప్పారు.

◆ రేపు స్క్రీనింగ్ శిబిరం

నారాయణఖేడ్: సంగారెడ్డిలో ఎస్‌బీఐ ద్వారా ద్విచక్రవాహన మెకానిక్, ఎలక్ట్రికల్ హౌజ్ వైరింగ్‌లో ఉచితశిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేయడానికి మే 2న ఖేడ్ మండల సమాఖ్య కార్యాలయంలో స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నట్లు ఖేడ్ ఐకేపీ ఏపీఎం వంశీకృష్ణ తెలిపారు. ద్విచక్ర వాహన మెకానిక్ శిక్షణ మే 9 నుంచి జూన్ 7వ తేదీ వరకు, హౌజ్ వైరింగ్ శిక్షణ మే 8 నుంచి జూన్ 7 వరకు ఉంటుందన్నారు. శిక్షణకాలంలో రోజుకు రూ.300 పారితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. 4 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, 10వ తరగతి ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, జాబ్‌కార్డులతో హాజరుకావాలని సూచించారు.

◆ మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్ కథనం ప్రకారం.. మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని బుధవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ముగ్గురికి రూ.1500 చొప్పన, ఇద్దరికి రూ.2 వేలు , మరో ఇద్దరికి రూ. వెయ్యి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

◆ నేడు నగర సంకీర్తన

జహీరాబాద్: పట్టణంలో మే 1న హరేరామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ బాధ్యుడు వినోద్ ప్రభూజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత యాత్రలో భాగంగా సా. 5గంటలకు పట్టణంలోని పంచముఖి ఆలయం నుంచి మార్కండేశ్వర ఆలయం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

◆ గాలికుంటు టీకాలు తప్పనిసరి



రాయికోడ్(అందోల్): పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ పాండియన్ పేర్కొన్నారు. మండలంలోని కుసునూర్‌లో బుధవారం 124 పశువులకు టీకాలు వేశారు. పశువుల ఆరోగ్య భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పోషకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులు బలంగా ఆరోగ్యంతో ఉండాలంటే సీజనల్ వ్యాధుల నివారణ కోసం వివిధ రకాల టీకాలను తప్పనిసరిగా పశువులకు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్ ఘని, గోపాలమిత్ర బాబయ్య, పోషకులు ఉన్నారు.

◆ అమరవీరులకు నివాళి

నారాయణఖేడ్: ఖేడ్‌లో ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో బుధవారం అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తుకారాంనాయక్ మాట్లాడుతూ.. అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు తెంకటికుమార్, ప్రశాంత్, అరవింద్, జాన్సన్, గణేష్, అభిషేక్, రాజేష్ పాల్గొన్నారు.

◆ అభివృద్ధి చెందిన దేశంగా భారత్

సంగారెడ్డి జోన్: 2047 సంవత్సరం నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్) మార్చేందుకు వాతావరణ చర్య ఒక పునాది రాయి అని శాస్త్రవేత్తలు వెల్లడించారు. బుధవారం కంది మండలంలోని ఐఐటీ హైదరాబాద్‌లో పర్యావరణ సవాళ్ల పరిష్కారానికి ప్రణాళికలను రూపొందించేందుకు సమావేశం నిర్వహించారు. వాతావరణ చర్య సమగ్ర విధానం, సాంకేతిక ఆవిష్కరణ, విధాన పరిశోధనలపై సమాంతర వర్కింగ్ గ్రూపులుగా జాతీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు డాక్టర్ స్వాతిజైన్, ప్రవీణ్, సాధన చాగంటి, పాలవత్ భాస్కర్ నాయక్, పోతుగంటి ప్రవీణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



నారాయణఖేడ్: నిర్వహిస్తున్న శోభయాత్ర

కల్హేర్(నారాయణఖేడ్): వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో కల్హేర్ మండల కేంద్రంలో, సిర్గాపూర్ మండలం ఉజలంపాడులో బసవేశ్వర మహారాజ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోచయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వీరశెట్టి పాల్గొన్నారు.

బసవన్న చూపిన మార్గంలో నడవాలి

జహీరాబాద్ టౌన్: సమాజంలోని మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. బసవేశ్వరుడు జగత్ గురువని, లింగాయత్ సమాజ్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. అంతకు ముందుగా దత్తగిరి కాలనీలోని బసవన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు.

బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మునిపల్లి(అందోల్): బసవ జయంతి సందర్భంగా ఆయా గ్రామాల్లో బసవేశ్వర, విగ్రహం, చిత్రపటాలకు వీర శైవ లింగాయత్‌లు, రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సదాశివపేటలో..

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని ఎడ్లబజార్ బసవేశ్వర మందిరం, బసవ సేవాసదన్‌లో బుధవారం మహాత్మా బసవేశ్వర 982వ జయంతిని వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. బసవ చౌక్ వద్ద ఉన్న బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు పూలమాలలు వేశారు. కోకట్టి వెంచర్‌లో బసవేశ్వర విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగ నిర్వహించారు. వీరశైవ లింగాయత్ సమాజం చౌకిమఠం,ఎడ్లబజార్ బసవేశ్వర మందిరాల అధ్యక్షుడు చీలమల్లన్న, గందిగరాజు వీరశైవులు భక్తులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్: బసవ జయంతిని బుధవారం ఖేడ్‌లో ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి 892 వ జయంతిని పురస్కరించుకొని ఉదయం నుంచి స్థానిక బసవ మండపంలో డోలాహరణం, వివిధ ఆధ్యాత్మిక తీక కార్యక్రమాలను నిర్వహించారు.